# BOARD OF SECONDARY EDUCATION (AP)
## SUMMATIVE ASSESSMENT – III
## TENTH CLASS SOCIAL STUDIES MODEL PAPER
## PAPER - I (TELUGU VERSION)

సమయం: 2 గం.45 ని. పార్టు – A & B గరిష్ఠ మార్కులు: 40

సూచన: ప్రశ్నపత్రం (A & B) చదువుకోవడానికి 15 నిమిషాలు, జవాబులు రాయడానికి 2.30 గంటలు కేటాయించారు.

సమయం: 2 గంటలు పార్టు – A మార్కులు: 30

### సెక్షన్ – I

సూచనలు: i) అన్ని ప్రశ్నలకు 1 – 2 వాక్యాల్లో సమాధానాలు రాయండి.

ii) అతిస్వల్ప సమాధాన తరహా ప్రశ్నలు.

iii) ప్రతి ప్రశ్నకు ఒక మార్కు. 4 × 1 = 4

1. రాంపురంలోని వ్యవసాయ కూలీలకు కనీస కూలీల కంటే తక్కువ కూలీ ఎందుకు లభిస్తోంది?
2. భారతదేశ శీతోష్ణస్థితిని ప్రభావితం చేసే అంశాలేవి?
3. మన జీవితంలో ఆదాయం కంటే ముఖ్యమైన ఇతర అంశాలకు కొన్ని ఉదాహరణలు ఇవ్వండి.
4. వ్యవసాయాభివృద్ధికి డెల్టా ప్రాంతాలు ఎలా దోహదపడతాయి?

### సెక్షన్ – II

సూచనలు: i) అన్ని ప్రశ్నలకు 4 – 5 వాక్యాల్లో సమాధానాలు రాయండి.

ii) స్వల్ప సమాధాన తరహా ప్రశ్నలు.

iii) ప్రతి ప్రశ్నకు రెండు మార్కులు. 5 × 2 = 10

5. ప్రపంచీకరణ ప్రక్రియలో బహుళజాతి సంస్థల పాత్ర ఏమిటి?
6. కింది పట్టికను పరిశీలించి, ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

| 2013లో భారతదేశం, దాని పొరుగు దేశాలకు సంబంధించిన కొన్ని వివరాలు | | | | | |
|---|---|---|---|---|---|
| దేశం | తలసరి ఆదాయం (డాలర్లలో) | ఆయుః ప్రమాణం సంవత్సరాల్లో | సగటున బడిలో గడిపిన సంవత్సరాలు | పాఠశాల విద్యలో ఉండే సంవత్సరాలు | ప్రపంచ మానవ అభివృద్ధి సూచికలో స్థానం |
| శ్రీలంక | 5170 | 75.1 | 9.3 | 12.7 | 92 |
| భారతదేశం | 3285 | 65.8 | 4.4 | 10.7 | 136 |
| పాకిస్థాన్ | 2566 | 65.7 | 4.9 | 7.3 | 146 |
| మయన్మార్ | 1817 | 65.7 | 3.9 | 9.4 | 149 |
| బంగ్లాదేశ్ | 1785 | 69.2 | 4.8 | 8.1 | 146 |
| నేపాల్ | 1137 | 69.1 | 3.2 | 8.9 | 157 |

ప్రశ్నలు

i) పోల్చడానికి వీలుగా అన్ని దేశాల తలసరి ఆదాయాలను ఏ కరెన్సీలో లెక్కిస్తారు?

ii) ప్రపంచ మానవ అభివృద్ధి సూచికలో శ్రీలంక మొదటి స్థానంలో ఉండటానికి గల కారణాలేవి?

**7.** ఆంధ్రప్రదేశ్ పటాన్ని గీసి, దానిలో నూతన రాజధానిని గుర్తించండి.

**8.** రానురాను ఉష్ణోగ్రతలు పెరిగి 'భూమి వేడెక్కిపోతోంది'. దీన్ని తగ్గించాలంటే అడవులను పెంచాలంటారు. భూగోళం వేడెక్కకుండా అడవులు ఎలా సహకరిస్తాయి?

**9.** కింది గ్రాఫ్‌ను పరిశీలించి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి.




ప్రశ్నలు

i) ఏ వర్గాల ప్రజలు తక్కువ కాలరీల ఆహారం తీసుకుంటున్నారు? ఎందువల్ల?

ii) పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో రోజుకు ఎన్ని కాలరీల శక్తినిచ్చే ఆహారం తీసుకోవాలి?

## సెక్షన్ – III

సూచనలు: **i)** కిందివాటిలో నాలుగు ప్రశ్నలకు 8 – 10 వాక్యాల్లో సమాధానాలు రాయండి.

**ii)** దీర్ఘ సమాధాన తరహా ప్రశ్నలు.

**iii)** ఈ ప్రశ్నలకు అంతర్గత వెసులుబాటు **(Internal Choice)** ఉంటుంది.

**iv)** ప్రతి ప్రశ్నకు నాలుగు మార్కులు. **4 × 4 = 16**

**10.** భారతదేశ శీతోష్ణస్థితిని, వ్యవసాయాన్ని హిమాలయాలు ఏవిధంగా ప్రభావితం చేస్తున్నాయి?

**(లేదా)**

విమానాశ్రయ నగరం అంటే ఏమిటి? దాని నిర్మాణ స్వరూపం ఏమిటి?

**11.** వ్యవస్థీకృత రంగంలోని ఉద్యోగాలను అందరూ కోరుకుంటారు. కానీ ఈ రంగంలోని ఉపాధి అవకాశాలు చాలా నిదానంగా పెరుగుతున్నాయి. ఫలితంగా, అధిక శాతం కార్మికులకు చాలా తక్కువ వేతనానికి అవ్యవస్థీకృత ఉద్యోగాలు తప్పించి మరో దారిలేదు. వీరు తరచూ దోపిడీకి గురవుతుంటారు. వీరికి న్యాయమైన వేతనాలు చెల్లించరు. వీరి సంపాదన చాలా తక్కువ. అది కూడా సక్రమంగా ఉండదు.

పై పేరా చదివి ప్రశ్నకు సమాధానం రాయండి.

ప్రశ్న: అందరూ వ్యవస్థీకృత రంగాన్నే కోరుకుంటారు. వ్యాఖ్యానించండి.

(లేదా)

భారతదేశంలోని 'నర్మదా లోయ అభివృద్ధి పథకం' వల్ల విద్యుదుత్పత్తి, సాగు నీటి వసతి, వరదల నియంత్రణ లాంటి ప్రయోజనాలు సమకూరుతాయని పేర్కొన్నారు. దీని వల్ల నష్టాలు కూడా లేకపోలేదు. వేలాది ఎకరాల్లో అటవీ ప్రాంతం, వ్యవసాయ భూమి ముంపునకు గురికావడం వల్ల జీవవైవిధ్యం, మానవ జీవితాలు ధ్వంసం అయ్యాయి. నిర్వాసితులైన వారిలో అధిక శాతం ఆదివాసీలు, దళితులు ఉన్నారు.

ప్రశ్న: లాంటి ప్రాజెక్టులు కట్టడం వల్ల లాభాలతో పాటు నష్టాలూ చవిచూడాల్సి వస్తుంది. దీనిపై మీ అభిప్రాయాలు రాయండి.

**12.** వలస వెళ్లిన వారు ఆ ప్రాంతంలో సమస్యలు సృష్టిస్తారా? సమస్యలకు కారణం అవుతారా? మీ సమాధానానికి కారణం రాయండి.

(లేదా)

నీటి లభ్యత రోజురోజుకూ తగ్గుతోంది. భూగర్భ జలాలు అడుగంటుతున్నాయి. ఈ సమస్యకు పరిష్కార మార్గాలు సూచించండి.

www.eenadupratibha.net

**13.** కిందివాటిని భారతదేశ పటంలో గుర్తించండి.

అ) 1. సిమ్లా రాజధానిగా ఉన్న రాష్ట్రం

2. థార్ ఎడారిలో వర్షపాతం తక్కువగా ఉండటానికి కారణమైన పర్వతాలు

3. వింధ్య, సాత్పురా పర్వతాల మధ్య ఉన్న నది

4. ఉదగ మండలంగా పిలిచే వేసవి విడిది ప్రాంతం

జ:




1. సిమ్లా రాజధానిగా ఉన్న రాష్ట్రం – హిమాచల్‌ప్రదేశ్

2. థార్ ఎడారిలో వర్షపాతం తక్కువగా ఉండటానికి కారణమైన పర్వతాలు – ఆరావళి

3. వింధ్య, సాత్పురా పర్వతాల మధ్య ఉన్న నది – నర్మదా నది

4. ఉదగ మండలంగా పిలిచే వేసవి విడిది ప్రాంతం – ఊటీ

(లేదా)

ఆ) 1. భారతదేశాన ఉత్తరాన ఉన్న ఎత్తయిన శిఖరం

2. నర్మదా నది దక్షిణాన ఉన్న త్రిభుజాకార ప్రాంతం

3. కేరళ తీరాన్ని పిలిచే పేరు

4. పశ్చిమ్ బంగకు ఉత్తరాన ఉన్న రాష్ట్రం

జ:




1. భారతదేశాన ఉత్తరాన ఉన్న ఎత్తయిన శిఖరం – కె2

2. నర్మదా నది దక్షిణాన ఉన్న త్రిభుజాకార ప్రాంతం – దక్కన్ పీఠభూమి

3. కేరళ తీరాన్ని పిలిచే పేరు – మలబారు తీరం

4. పశ్చిమ్ బంగకు ఉత్తరాన ఉన్న రాష్ట్రం – సిక్కిం

www.eenadupratibha.net

సమయం: 30 నిమిషాలు | పార్టు – B | మార్కులు: 10

## సెక్షన్ – IV

సూచన: సరైన జవాబును ఎన్నుకుని వాటికి ఎదురుగా ఉన్న బ్రాకెట్‌లో A, B, C, D లలో ఒకదాన్ని రాయండి.

$20 \times \frac{1}{2} = 10$

**14.** భారతదేశ ప్రామాణిక కాల మండల రేఖాంశం ( )

A) $82\frac{1^\circ}{2}$ తూర్పు రేఖాంశం B) $80\frac{1^\circ}{2}$ తూర్పు రేఖాంశం

C) $84\frac{1^\circ}{2}$ తూర్పు రేఖాంశం D) $86\frac{1^\circ}{2}$ తూర్పు రేఖాంశం

**15.** లింగ వివక్ష అంటే ( )

A) స్త్రీ, పురుషులు B) స్త్రీ, పురుషులను అసమానంగా చూడటం

C) స్త్రీలు D) పురుషులు

**కింది పట్టికను పరిశీలించి 16, 17, 18, 19 ప్రశ్నలకు సమాధానాలను బ్రాకెట్‌లో ఉంచండి.**

**ప్రపంచ జనాభా – గతం, భవిష్యత్తు అంచనా (మిలియన్లలో)**

**సంవత్సరం**

| ప్రాంతం/ సంవత్సరం | 1500 | 1600 | 1700 | 1800 | 1900 | 1950 | 1999 | 2012 | 2050 | 2150 |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ప్రపంచం | 458 | 580 | 682 | 978 | 1,650 | 2,521 | 5,978 | 7,052 | 8,909 | 9,746 |
| ఆఫ్రికా | 86 | 114 | 106 | 107 | 133 | 221 | 767 | 1,052 | 1,766 | 2,308 |
| ఆసియా | 243 | 339 | 436 | 635 | 947 | 1,402 | 3,634 | 4,250 | 5,268 | 5,561 |
| యూరప్ | 84 | 111 | 125 | 203 | 408 | 547 | 729 | 740 | 628 | 517 |
| లాటిన్ అమెరికా, కరేబియన్ | 30 | 10 | 10 | 24 | 74 | 167 | 511 | 603 | 809 | 912 |
| ఉత్తర అమెరికా | 3 | 3 | 2 | 7 | 82 | 172 | 307 | 351 | 392 | 398 |
| ఓషియానియా | 3 | 3 | 3 | 2 | 6 | 13 | 30 | 38 | 46 | 51 |

**16.** ప్రపంచ జనాభా మొదటిసారి రెట్టింపు కావడానికి సుమారుగా పట్టిన శతాబ్దాలు ( )

A) 4 శతాబ్దాలు B) $3\frac{1}{2}$ శతాబ్దాలు C) $2\frac{1}{2}$ శతాబ్దాలు D) 3 శతాబ్దాలు

**17.** జనాభా మార్పునకు కారణం ( )

A) జననాలు B) మరణాలు C) వలసలు D) అన్నీ

**18.** భవిష్యత్‌లో జనాభా గణనీయంగా తగ్గనున్న ఖండం ( )

A) దక్షిణ అమెరికా B) ఆఫ్రికా C) ఉత్తర అమెరికా D) ఆసియా

**19.** జనాభా పెరగకుండా ఉండాలంటే ఏం చేయాలి? ( )

A) కుటుంబ నియంత్రణ పాటించాలి B) వివాహ వయసును తగ్గించాలి

C) వైద్య సౌకర్యాలు పెంచాలి D) ఏదీకాదు

www.eenadupratibha.net

**20.** సగటు దేన్ని తెలియజేయదు? ( )

A) ప్రజల మధ్య అంతరాలను B) ప్రజల ఆదాయాలను

C) ఎ, బి D) ఏదీకాదు

**21.** కింది వాటిలో సరైంది ఏది? ( )

A) భూమధ్య రేఖకు దగ్గరగా ఉండే ప్రాంతాలు చల్లగా ఉంటాయి.

B) ధ్రువ ప్రాంతాల వద్ద వెచ్చగా ఉంటుంది.

C) $0^\circ$ అక్షాంశానికి దగ్గరగా ఉన్న ప్రాంతాల్లో ఉష్ణోగ్రత ఎక్కువ.

D) అన్నీ సరైనవే

**22.** సరైన వ్యాఖ్యను గుర్తించండి. ( )

1) రెండు నదుల కలయిక వల్ల పుట్టిన నది గంగ.

2) కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు తుంగభద్ర నదీ జలాలను పంచుకుంటున్నాయి. ( )

A) 1 సరైంది B) 2 సరైంది

C) రెండూ సరైనవే D) రెండూ సరైనవి కావు

**23.** జతపరచండి. ( )

1) కోటి జనాభాకు మించి ఉన్న నగరాలు a) క్లాస్ – I నగరాలు

2) పది లక్షలు – కోటి మధ్య జనాభా ఉన్న నగరాలు b) మెట్రోపాలిటన్ నగరాలు

3) ఒక లక్ష – పది లక్షల మధ్య ఉన్న పట్టణ ప్రాంతాలు c) మహా నగరాలు

A) 1 – a, 2 – b, 3 – c, B) 1 – c, 2 – b, 3 – a

C) 1 – b, 2 – c, 3 – a D) ఏదీకాదు

**24.** కిందివాటిలో ఉత్పత్తి కారకం కానిది ( )

A) భూమి B) శ్రమ

C) మూలధనం D) రవాణా సౌకర్యాలు

**25.** చెరకు నరకడానికి వెళ్లే కూలీల వలసను ఏమంటారు? ( )

A) కాలానుగుణ వలస B) అంతర్గత వలస

C) అంతర్జాతీయ వలస D) A, B

**26.** ప్రపంచీకరణ ప్రక్రియకు ముఖ్య కారణం ( )

A) పరిశ్రమల అభివృద్ధి

B) సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి

C) సాంకేతిక పరిజ్ఞానం వేగంగా అభివృద్ధి చెందడం

D) ఏదీకాదు

**27.** ఒకే విస్తీర్ణంలో సంవత్సరంలో ఒకటి కంటే ఎక్కువ పంటలను పండించడాన్ని ఏమంటారు? ( )

A) బహుళ పంటల సాగు B) బహుళ పంటల ఉత్పత్తి

C) హరిత విప్లవం D) ఖరీఫ్, రబీ పంటల సాగు

**28.** జాతీయ పోషకాహార సంస్థ ఎక్కడ ఉంది? ( )

A) విజయవాడ B) నాగ్‌పూర్ C) భువనేశ్వర్ D) హైదరాబాద్

**29.** 'సైలెంట్ స్ప్రింగ్' (నిశ్శబ్ద వసంతం) పుస్తక రచయిత ( )

A) బావామహాలియా B) రాచెల్ కార్సన్ C) జె.ఎం.కీన్స్ D) మేధాపాట్కర్

**30.** స్థూల జాతీయోత్పత్తి అంటే ( )

A) మొత్తం సేవల విలువ B) మొత్తం వస్తువుల విలువ

C) A, B D) ఏదీకాదు

**31.** వీరిని ప్రశంసించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ( )

A) వ్యవసాయ కూలీలు B) పెద్ద రైతులు

C) చిన్న రైతులు D) ఎవరూ కాదు

**32.** ఒక దేశం కంటే ఎక్కువ దేశాల్లో ఉత్పత్తులను నియంత్రించే సంస్థలను ఏమంటారు? ( )

A) ఏక జాతి సంస్థ B) ప్రభుత్వ కంపెనీలు

C) బహుళజాతి సంస్థలు D) విదేశీ సంస్థలు

**33.** ప్రభుత్వం ఆహార పదార్థాలను ప్రజలకు దీని ద్వారా అందిస్తుంది. ( )

A) ప్రయివేటు వ్యవస్థ B) ప్రజా పంపిణీ వ్యవస్థ

C) సూపర్ బజార్ D) బహుళ జాతి వ్యవస్థ

## పార్టు – B

## జవాబులు

14-A; 15-B; 16-D; 17-D; 18-C; 19-A; 20-A; 21-C; 22-C; 23-B; 24-D; 25-A; 26-C; 27-A; 28-D; 29-B; 30-C; 31-A; 32-C; 33-B.

**రచయిత: బొమ్మిడి నారాయణరావు**